క్లుప్తంగా

డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు

● ముగ్గురిపై కేసు నమోదు

కన్నాయిగూడెం : న్యూ ఇయర్ వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఎస్సై వెంకటేష్ మండలంలో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. మంగళవారం రాత్రి మద్యం తాగి వాహనాలు నడుపుతూ అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతన్న వారిని అదుపులోకి తీసుకోని డ్రంకెన్ డ్రైవ్ చేసినట్లు ఎస్సై వెల్లడించారు. ముగ్గురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

గణపురం : గణపురం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన చిలుమోజు కృష్ణమాచారి అలియాస్ కిట్టు (26) ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో కృష్ణమాచారి ఉరేసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడగా స్థానికులు గమనించి భూపాలపల్లి సివిల్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. అప్పటికే కృష్ణమాచారి మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు వున్నారు. మృతికి గల కారణాలు తెలియరాలేదు.

సెప్టిక్ ట్యాంక్‌లో పడి..

మడికొండ : ప్రమాదవశాత్తు సెప్టిక్ ట్యాంక్‌లో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కాజీపేట మండలం భట్టుపల్లిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి చెందిన కేతిరి ఎల్లయ్య (54) కొద్ది నెలలుగా హనుమకొండ అడ్వకేట్స్ కాలనీలో నివసిస్తూ, కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 5 నెలల నుంచి భట్టుపల్లి శివారులో బండారి మనోజ్‌కుమార్ కొత్తగా బిల్డింగ్ నిర్మిస్తుండగా వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఇంటి యజమాని చూడగా సెప్టింక్ ట్యాంక్‌లో పడి మృతి చెందినట్లు పోలీసులకు సమచారం అందించాడు. పోలీసులు మృతుడి కుమార్తె పాలకుర్తి స్వప్నకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుమార్తె స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మడికొండ సీఐ కిషన్ తెలిపారు.

వాహనం ఢీకొని..

ములుగు రూరల్ : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని గట్టమ్మ దేవాలయం వద్ద బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. దేవగిరిపట్నం గ్రామానికి చెందిన ఏలూరు శ్రీనివాస్‌రెడ్డి (42) గట్టమ్మ నుంచి నడుచుకుంటూ ములుగు వైపునకు వస్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించారు, మృతదేహాన్ని ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

చెరువు శిఖంలో సేద్యం

మాయమవుతున్న చెరువు భూములు

● పట్టించుకోని ఇరిగేషన్, రెవెన్యూ శాఖ



బోరునర్సాపురం ఉప్పలనర్సయ్య చెరువులో సాగుకు సిద్ధం చేస్తున్న శిఖం భూములు

మంగపేట : చెరువు శిఖం భూములు కబ్జా చేసి సాగు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో వందల ఎకరాల భూమి మాయవుతోంది. మండలంలోని వివిధ చెరువుల్లో కబ్జాదారులు దర్జాగా సేద్యం చేస్తున్నా సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి చూడక పోవడం వెనుక అంతర్యం ఏంటని ఆయా చెరువుల ఆయకట్టు రైతులు ప్రశ్నిస్తున్నారు. భూ బకాసురులు ప్రతి ఏటా చెరువుల శిఖం భూములను దున్నుతూ సాగు భూములుగా మార్చుకుంటున్నా సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. దీంతో మండలంలోని మొత్తం 133 చెరువుల్లో సగానికి పైగా చెరువుల్లో వేలాది ఎకరాల భూమి అన్యాక్రాంతమైందని ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం చుట్టు ఉన్న ఈదులకుంట, గొళ్లకుంట, వెంకన్నకుంట చెరువులు పూర్తిగా కనుమరుగై వాటి శిఖం భూములు పూర్తిగా కబ్జాకు గురయ్యాయి. కాగా మండల కేంద్రంలోని మంగపేట ఊరచెరువు శిఖం భూమి కొంత మేర కబ్జాకు గురికావడం గమనార్హం. శిఖం భూములు కబ్జాచేసి ట్రాక్టర్లతో చదును చేసి సాగు భూములుగా మార్చుతున్నారని, చెరువుల్లో నీరు నిల్వ ఉండక పోవడంతో తమ ఆయకట్టు భూములకు సాగు నీరు అందక ఎండిపోతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలోని బోరునర్సాపురం ఉప్పలనర్సయ్య చెరువు, తిమ్మంపేట ఊరచెరువు, కోడలు చెరువు, చెరుపల్లి పెద్ద చెరువుల్లో సాగునీటికి ఉపయోగపడే నీటిని బయటకు పంపిస్తున్నారు. కలెక్టర్ స్పందించి శిఖం భూములు అక్రమ సాగును నిలుపుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయకట్టు సాగు రైతులు కోరుతున్నారు.

హద్దుల ఏర్పాటులో నిర్లక్ష్యం



చెరువు శిఖం భూములకు హద్దులు ఏర్పాటు చేయడంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో వందల ఎకరాల చెరువు శిఖం భూములు కబ్జాకు గురయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి శిఖం భూములను కాపాడాలి.

– నల్లెబోయిన లక్ష్మణ్‌రావు, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

సాగుదారులకు నోటీసులు ఇస్తాం..



చెరువు శిఖం భూముల్లో సాగు చేసే రైతులను గుర్తించి నోటీసులు జారీ చేస్తాం. చెరువు భూముల్లో సాగు చేయకుండా ఉండేందుకు రైతులపై స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తాం.

– వలీమ్ మహమ్మద్, ఇరిగేషన్ ఏఈ

సారలమ్మ జాతరకు ఏర్పాట్లు చేయాలి

● మేడారం ఆలయ డైరెక్టర్ శోభన్



సారలమ్మ గుడి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

కన్నాయిగూడెం : ఐలాపూర్ గ్రామంలో ఫిబ్రవరి మాసంలో జరిగే సమ్మక్క–సారలమ్మ జాతరకు సర్వాయి నుంచి వెళ్లనున్న సారలమ్మ అమ్మవారి జాతరకు ఏర్పాట్లు చేయాలని మేడారం ఆలయ డైరెక్టర్ పాడెం శోభన్ అధికారులను కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం చుట్టుపక్కల గ్రామస్తులు, భక్తులు సర్వాయిలో నెలకొన్న సారలమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శోభన్ దర్శించుకోని మాట్లాడారు. కార్యక్రమంలో దేవరబాల వాసం లక్ష్మణ్ రావు, పూజారులు నల్లెబోయిన మోహన్రావు, దామోదర్, సంపత్, గంగరాజు, సంతోష్, కోరం రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



కాటారం: బుచ్చయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మధు తదితరులు

కాటారం : మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. బొడ్డు లక్ష్మినారాయణ, డొంగిరి బుచ్చయ్య, బొమ్మన మొండక్క మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పుట్ట మధు వెంట బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జ్ జోడు శ్రీనివాస్, పంతకాని సడ్వలి, మండల లక్ష్మారెడ్డి, కొండగొర్ల వెంకటస్వామి, గాలి సడ్వలి, జక్కు శ్రావణ్, శ్రీలక్ష్మి చౌదరి, వంగల రాజేంద్రాచారి, గడ్డం చంద్రయ్య, చల్ల శేఖర్ తదితరులు ఉన్నారు.

కాళేశ్వరం : మహదేవపూర్ మండల కేంద్రంలో ఇటీవల మృతిచెందిన చిగురు వేణుగోపాల్ కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు బుధవారం పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, కేదారి గీత తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సతీష్‌గౌడ్, నాయకులు

టేకుమట్ల : యువత క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని అంకుషాపూర్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతికి నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ని యూత్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ సమయాల్లో యువకులు, సెలవుల్లో విద్యార్థులు వ్యసనాలకు లోను కాకుండా క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని కోరారు. వ్యసనాల వల్ల జీవితం వృథా అవుతుందని, సమాజంలో గుర్తింపు సైతం లేకుండా పోతుందని, తల్లిదండ్రులకు, ఊరికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యల చిరంజీవి, నరేష్, నూనేటి నమేష్, గొల్లపల్లి శ్రీకాంత్, రాజు, పండుగ అనిల్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

టేకుమట్ల : నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కత్తి సంపత్ గౌడ్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల, జిల్లా నాయకులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వలియాబీ సలీం

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని జీసస్ సేవ్స్ మినిస్ట్రీవ్ చర్చిలో 2025 క్యాలెండర్‌ను జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యురాలు వలియాబీ సలీం బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాస్టర్ ఎలియాజర్, సల్మాన్‌రాజ్, బ్యూలా ఫిలిప్స్, రాకేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులు

రేగొండ : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో బుధవారం కురుమ సంఘం గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దయ్యాల కిరణ్, ప్రధాన కార్యదర్శిగా కడారి జనార్దన్, ఉపాధ్యక్షులుగా రాజకొమురయ్య, కుమార్, కార్యదర్శిగా జనార్దన్, కోశాధికారిగా భద్రయ్య, కార్యవర్గ సభ్యులుగా రవి, భిక్షపతి, రవీందర్, కుమార్, ఓదెలు, సతీష్, శ్రీను, రమేష్, రాజ్‌కుమార్, తిరుపతి, ఐలుస్వామి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ.. కురుమ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం



నైవేద్యం తీసుకెళ్తున్న శ్రీనివాస్, మాలధారులు

కాటారం : మండల కేంద్రంలోని శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా బుధవారం కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. అంతకు ముందు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాలధారణ స్వాములతో కలిసి నైవేద్యం సమర్పించారు. అన్నదాత కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బచ్చు అశోక్‌గుప్త, కమిటీ చైర్మన్ బచ్చు ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి పీచర రామకృష్ణరావు, ఉపాధ్యక్షుడు చీమల రాజు, గురుస్వాములు జక్కు మొగిలి, అయిత వెంకన్న, పెండ్యాల రంజిత్, అయ్యప్ప మాలధారణ స్వాములతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కానరాని ఏటీఎం కేంద్రాలు!

నగదు విత్‌డ్రాకు ఇబ్బందులు

● ప్రైవేటును ఆశ్రయించి నష్టపోతున్న ఖాతాదారులు



కొత్తపల్లిగోరి తెలంగాణ గ్రామీణ బ్యాంకు

రేగొండ : ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల్లో భాగంగా లబ్ధిదారులకు నేరుగా నగదు అందించకుండా, పారదర్శకత కోసం వారి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. రైతు భరోసా, రైతు రుణమాఫీ, పింఛన్ డబ్బులు, ఉపాధిహామీ పథకాల నగదును రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. కానీ నగదు విత్‌డ్రా చేసేందుకు రెండు మండలాల్లో ఒక్క ఏటీఎం కూడా లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకు ఎదుట రోజంతా నిరీక్షిస్తున్నామని వాపోతున్నారు. రేగొండ మండలంలో 23 గ్రామపంచాయతీలు, కొత్తపల్లిగోరి మండలంలో 14 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తపల్లిగోరి మండలంలోని బ్యాంకు శాయంపేట మండలంలోని కొప్పుల, సూర్యనాయక్ తండా, గంగిరేణిగూడెం గ్రామాలకు కూడా సేవలందిస్తోంది. వాటిలో దాదాపు 30 వేలకు పైగా ఖాతాదారులున్నారు. ఈ రెండు మండలాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మాత్రమే ఉంది. అయితే ఏటీఎం లేకపోవడంతో పరకాల, ములుగుకు వెళ్తున్నారు.

ఆధార్ కార్డుతోనే విత్‌డ్రా..

రేగొండ, కొత్తపల్లిగోరి మండల కేంద్రాల్లో ఏటీఎం కేంద్రాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఖాతాదారుల అవసరాన్ని ఆసరాగా తీసుకుంటున్న ప్రైవేట్ వ్యక్తులు, ఆధార్ బయోమెట్రిక్, వేలిముద్ర ఆధారంగా నగదు విత్‌డ్రా చేస్తున్నారు. దీంతో ఖాతాదారుల నుంచి కమీషన్ తీసుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో ఖాతాదారులకు తెలియకుండా తమ ఖాతాల్లోకి నగదు బదిలీ చేయించుకుంటున్నారు. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు స్పందించి వెంటనే మండల కేంద్రంలో ఏటీఎం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఏటీఎం ఏర్పాటు చేయాలి



రేగొండ, కొత్తపల్లిగోరి మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు వద్ద ఏటీఎం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. బ్యాంకు మూసి ఉన్న సమయంలో నగదు విత్ డ్రా చేసేందుకు ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయిస్తున్నాం. ఆయా మండల కేంద్రాల్లో ఏటీఎం సెంటర్ ఏర్పాటు చేయాలి.

– సూదనబోయిన సుమన్, కొత్తపల్లిగోరి



ములుగు: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఏటూరునాగారం: ఇంటి ఎదుట రంగవల్లి



వెంకటాపురం(కె): కేక్‌కట్ చేస్తున్న పాస్టర్ రాజేష్



మంగపేట: కమలాపురంలో..

ఘనంగా న్యూ ఇయర్ సంబురాలు



మంగపేట: అగాపే చర్చిలో న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు



మంగపేట: హరిదాసుకు కానుకలు ఇస్తూ..



మంగపేట: ఇంటి ముందు చిన్నారులతో కలిసి ముగ్గు వేస్తున్న మహిళ

కన్నాయిగూడెం : మండలంలోని అన్ని గ్రామాల్లో యువత, మహిళలు, చిన్నారులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం రాత్రి 12 గంటల తర్వాత 2025 సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంతరం కేక కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బుట్టాయిగూడెం చర్చిలో పాస్టర్ వెంకన్న ఆధ్వర్యంలో ప్రార్థనల అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. మహిళలు ఇంటి వాకిళ్లల్లో ముగ్గులతో అలంకరించారు.

ములుగు : న్యూ ఇయర్ వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ జంగిలి రవి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు భూసా సాంబయ్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, యాదవ సంఘం కోశాధికారి చీకుర్తి రమేష్, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ అల్లాడి రాజేశ్వరావు, సంజయ్ ఉన్నారు.

నూతన ఉత్సాహంతో..

ఏటూరునాగారం : మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేసి హ్యాపి న్యూ ఇయర్‌కు వెల్‌కమ్ చెప్పారు. చిన్నారులు గ్రీటింగ్ కార్డులను అందజేస్తూ శుభాకాంక్షలు చెబుకున్నారు. జెడ్పీహెచ్ఎస్‌లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలను చేసి కేక్ కట్ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై తాజొద్దీన్ తెల్లవారుజాము న పెట్రోలింగ్ చేపట్టారు.

వెంకటాపురం(కె) : మండలంలో నూతన సంవత్సర వేడుకలను మంగళవారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్పి ఇంటి ముందు రంగులను వేశారు. యువకులు కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. కాగా మండల కేంద్రంలోని చర్చిలో, మొర్రవానిగూడెం, బోధాపురం చర్చిలో బుధవారం కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.

వాజేడు : మండల వ్యాప్తంగా ప్రజలు నూతన సంవత్సర వేడుకలను బుధవారం నిర్వహించుకున్నారు. 2024 సంవత్సరానికి గుడ్‌బై చెప్పి 2025 సంవత్సరానికి ఆహ్వానం పలికారు. భక్తులు దేవాలయాల్లో పూజలను నిర్వహించగా క్రైస్తవులు చర్చిల్లో ప్రార్థనలు చేశారు.

మంగపేట : నూతన సంవత్సర వేడుకలను ప్రజలు మంగళవారం అర్ధరాత్రి ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ఉదయాన్నే 2025 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ రంగవళ్లులతో అలంకరించారు. హరిదాసులకు కానుకలు సమర్పించారు. కమలాపురంలోని అపోస్తలుల చర్చిలో పాస్టర్ కిన్నెర ఆదాము, మంగపేట అగాపే చర్చిలో పాస్టర్ దేవరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థలనలు నిర్వహించి కేక్ కట్ చేశారు. వివిధ గ్రామాల్లోని మన్నా, సీయేను, హెబ్రోను, సీఎస్ఐ తదితర చర్చిలో నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాస్టర్లు విజయరాజు, కృపానిధి, తిమోతి, శ్రీనివాసపాల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



కన్నాయిగూడెం: బుట్టాయిగూడెంలో..



ఏటూరునాగారం: కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



గ్రీటింగ్‌లు పంచుకుంటున్న చిన్నారులు



వాజేడు: రంగులతో ముగ్గులు వేస్తున్న యువతులు

సివిల్ సప్లయీస్ కార్మికుల రిలే నిరాహార దీక్ష



దీక్షలో పాల్గొన్న సివిల్ సప్లయీస్ కార్మికులు

పరకాల : తెలంగాణ ప్రభుత్వం సివిల్ సప్లయీస్ కార్మికులకు బస్తాలపై పెంచిన ధరలను తక్షణమే అమలులో తీసుకురావాలని పరకాల సివిల్ సప్లయీస్ గోదాం కార్మిక సంఘం అధ్యక్షుడు గడ్డం సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగంగా పరకాల సివిల్ సప్లయీస్ గోదాం ఎదుట కార్మికులు రిలే నిరాహారదీక్ష నిర్వహిస్తున్నారు. ఈ దీక్షను ఉద్దేశించి బుధవారం సురేష్ మాట్లాడారు. పెంచిన ధరలను ప్రభుత్వం అమలు చేయాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మచ్చ శంకర్, కృష్ణ, జి.మహేందర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.